www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 17 జనవరి 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

సురుచిలో నటుడు రవిప్రకాష్ సందడి

కాజాలు బహూకరిస్తున్న మల్లిబాబు దంపతులు

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరం సురుచి ఫుడ్స్‌లో సినీ నటుడు రవి ప్రకాష్ సోమవారం సందడి చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండపేట పట్టణంలోని బంధువుల ఇంటికి వచ్చిన ఆయన సురుచిని సందర్శించారు. సురుచి అధినేత పోలిశెట్టి మల్లిబాబు రవి ప్రకాష్ కు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించి బాహుబలి కాజాను, ఆంధ్రా పిండివంటలను బహూకరించారు. అనంతరం మల్లిబాబుతో కొద్దిసేపు ముచ్చటించారు. సురుచి సిబ్బంది, అభిమానులతో ప్రకాష్ తో సెల్ఫీలు దిగారు.

'ప్రభ'వించిన కోనసీమ

ప్రజాశక్తి-యంత్రాంగం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రభల ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని చూడటానికి అనేక మంది ప్రజలు పోటెత్తారు. వివరాలు ఇవి..

అంబాజీపేట సంక్రాంతి రోజున కోనసీమ ప్రభవించింది. జగ్గన్నతోట, వాకలగరువు, తొండవరం, పలుగ్రామాల నుంచి ప్రభలను ఉత్సాహంగా కేరింతలతో తీసుకెళ్లారు. సాంప్రదాయాన్ని గౌరవిస్తూ వేలాది మంది యాత్రికులు తరలివచ్చారు. ఏవిధమైన ఇబ్బందులు లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. **కొత్తపేట** మకర సంక్రాంతి రోజున కొత్తపేటలో జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ప్రభల ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఉభయగోదావరి జిల్లాల నుంచి తరలివచ్చిన జనంతో కొత్తపేట వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. పోటాపోటీగా సాగిన బాణసంచా కాల్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆదివారం ఉదయం పాత రామాలయం, కొత్త రామాలయం, బోడిపాలెం వీధుల ప్రభల ఊరేగింపు కొత్తపేట ప్రధాన పురవీధుల్లో సాగింది. ఈ మూడు ప్రధాన వీధుల ప్రభలను అనుసరిస్తూ చిన్న ప్రభలను ఊరేగించారు. అఖిలపక్ష నాయకులు దేవతామూర్తులను దర్శించుకున్నారు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కొత్తపేట డిఎస్‌పి కెవి.రమణ ఆధ్వర్యంలో వి.మణికుమార్ బందోబస్తు నిర్వహించారు.ప్రభలు తిరుగు ప్రయాణం చేసేటప్పుడు సంస్కృత కార్యక్రమాలతో పాటు డ్యాన్స్ ప్రోగ్రాములు నిర్వహిస్తారు. కానీ డ్యాన్సులను పోలీసులు అడ్డుకోవడంతో కమిటీ వారు ప్రభల మెయిన్ రోడ్డు మీదగా వదిలి వెళ్లారు. విషయం తెలుసుకున్న ఎమ్‌ఎల్‌ఎ వచ్చి ప్రభల ఉత్సవాన్ని జరిపించారు. సోమవారం మందపల్లి ,వానపల్లి గ్రామాల్లో ప్రభత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. **రామచంద్రపురం** కె.గంగవరం మండలంలో శివాల గ్రామంలో జరిగిన ప్రభల తీర్థానికి యాత్రికులు పోటెత్తారు. ఇక్కడ ఐదు గ్రామాల నుంచి అలంకరించిన ప్రభలను శివాలపాటిమీద గల పాపమ్మ అమ్మవారు ఆలయానికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇళ్ల సూర్యనారాయణ. ఓబులునేని రాజకుమార్. శివల గ్రామ సర్పంచ్ అనసూరి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** కనుమ పండుగ సందర్భంగా గొల్లవిల్లి, భీమనపల్లి, చల్లపల్లి తదితర గ్రామాలలో ప్రభల ఊరేగింపులు జరిపారు. **కాట్రేనికోన** చెయ్యేరులో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కనుమ పండుగ సందర్భంగా రాయుడు పాలెంలో నిర్వహించిన ప్రభల తీర్థంలో యాత్రికులు ప్రభలకు నిర్వహించారు. ఈ ఉత్సవంలో చేయ్యేరుకు చెందిన ప్రభలతో పాటు అయినా పురం, పెనుమల్లే, సిహెచ్. గున్నేపల్లి గ్రామాల ప్రభలు తీసుకువచ్చారు.

జగ్గన్నతోట వద్ద ప్రభను అప్పరకౌశిక్‌ను దాటిస్తున్న యాత్రికులు, చిత్రంలో తిలకిస్తున్న జనసందోహం

కొత్తపేటలో బాణసంచా కాల్పులు

కొత్తపేటలో జరిగిన ప్రభల ఉత్సావానికి హాజరైన ప్రజలు



కె.గంగవరం మండలం శివల గ్రామంలో..

ఆకట్టుకుంటున్న ఎత్తైయిన వాకలగరువు, తొండవరం ప్రభలు

బహుమతులు అందజేస్తున్న ఎంపీ చింతా అనురాధ, చిత్రంలో మెట్రోకెమ్ అధినేత వెంకటేశ్వరరావు

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-అమలాపురం

సంక్రాంతి సందర్భంగా మెట్రో కెమ్ అధినేత నందేపు వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ముగ్గులు పోటీల్లో విజేతలకు బహుమతులను ఎంపీ చింతా అనురాధ అందజేశారు. మూడు రోజుల పాటు సంక్రాంతి ఉత్సవాల్లో నిర్వహణలో భాగంగా రెండో రోజు ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ సంక్రాంతి ఉత్సవాల్లో మరిన్ని క్రీడలను చేర్చాలని కోరారు. సంక్రాంతి సందర్భంగా మెట్రో కెమ్ అధినేత నందేపు వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సతీమణి విజయలక్ష్మి మాట్లాడుతూ తమ సంస్థల్లో అత్యధిక ఉద్యోగులు మహిళలే అన్నారు. 300 మంది మహిళలు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మెట్ల రమణబాబు, మాజీ ఎమ్‌ఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు, టిడిపి నాయకులు హరీష్ బాలయోగి, చిక్కాల గణేష్, అల్లాడ స్వామి నాయుడు, జున్నూరి బాబీ, నల్లా స్వామి, గంధం పల్లంరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి నాలుగు తరాల సందడి

ప్రజాశక్తి - మామిడికుదురు

ఉద్యోగాలు, ఉపాధి పేరుతో స్వగ్రామానికి దూరంగా వేరే వేరు ప్రదేశాల్లో స్థిరపడిన వారు కూడా సంక్రాంతికి తమ స్వగ్రామానికి చేరుకుంటారు. సుదూరంలో ఉన్న వారసులంతా ఇంటికి రావడంతో కుటుంబ పెద్ద సంతోషమంతా ఇంతా అంతా కాదు. మామిడికుదురు మండలం పెదపట్నంలంక కు చెందిన యేడిద సత్యనారాయణ, తులసమ్మ కుటుంబీకులు సంక్రాంతి పండుగకు ఇతర ప్రాంతాల నుంచి తరలి రావడంతో ఆదివారం వారింట సంక్రాంతి సందడి నెలకొంది. నాలుగు తరాలు వారు ఒకచోట చేరడంతో ఆనందం వెల్లివిరిసింది. బెంగుళూరు, హైదరాబాద్, వైజాగ్, వీరవాసరం తదితర ప్రాంతాల నుంచి కొడుకులు, మనుమలు, మనుమరాళ్లు, వారి పిల్లల కేరింతలతో అనుబంధాల సిరులు కళకళాడాయి. కుటుంబ సభ్యులంతా ఒక చేటి సందడి చేశారు.

పెదపట్నంలంకలో యేడిద సత్యనారాయణ కుటుంబసభ్యులు

సినీ నటి హేమకు చిత్ర పటం అందజేసున్న దృశ్యం

బాల బాలాజీ శాశ్వత అన్నదాన నిధికి విరాళాలు

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ ఆలయ శాశ్వత అన్నదాన నిధికి సంక్రాంతి రోజున స్థానికులు ఆక్సింతలనాగ వెంకట సుబ్బారావు అన్నపూర్ణ దంపతులు రూ.10,516, పాశర్లపూడికి చెందిన కందాల కృష్ణ చైతన్య దేవిక దంపతులు రూ.30 వేలు, సోమవారం విశాఖకు చెందిన మేడిశెట్టి కుర్మారావు, జ్యోతి దంపతులు రూ.10వేలు, సినీ నటి కోళ్ల హేమ రూ.10వేలు విరాళం అందసేసినట్టులు ఆలయ ఇఒ ఎమ్‌కెటి నాగ వరప్రసాద్ తెలిపారు. స్తానికులు గుడిమెట్ల కష్ణ మూర్తి కుటుంబ సభ్యులు రూ.22వేలు విలువైన వెండి దీపపు కుందులు అందజేశారు. దాతలకు స్వామి వారి చిత్ర పటములు, ప్రసాదాలు అందజేశామని ఛైర్మన్ చిట్టూరి రామ కష్ణ తెలిపారు.

మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి

కొత్తపేటడివిజన్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుమలత

ప్రజాశక్తి - ఆలమూరు

కొత్తపేట డివిజన్‌లో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తానని నూతన నియమితులైన కొత్తపేట వైద్య ఆరోగ్యశాఖ డివిజనల్ అధికారి ఎమ్.సుమలత అన్నారు. డిఎం అండ్ హెచ్ఒ ఎం.దుర్గారావు కొత్తపేట వైద్య ఆరోగ్యశాఖ డివిజనల్ అధికారి ఎమ్.సుమలతను నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆమె మండలంలోని చొప్పెల్ల పిహెచ్‌సిలో ప్రధాన వైద్యాధికారి గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.వైద్య సేవల్లో రోగుల మన్ననలు పొందుతూ మండలంలో ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ కోవిడ్ నియంత్రించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించి, సంబంధిత గ్రామాల్లో నూరు శాతం వ్యాక్సినేషన్ అందించిన ఘనత పొందిన ఏకైక వైద్యులుగా గుర్తింపు సాధించారు. ఇటీవల ఈమె వైద్య సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఆమెను కొత్తపేట వైద్య ఆరోగ్యశాఖ డివిజనల్ అధికారిగా నియమిస్తూ డిఎంఅండ్‌హెచ్ఒ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించనున్న సుమలతకు మండల వైసిపి కన్వీనర్ తమ్మ న శ్రీనివాసు, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యు రాలు తోరాటి సీతామహాలక్ష్మి, మాజీ ఎంపిపి తోరాటి రాంబాబు, మాజీ పిహెచ్‌సి ఛైర్మన్ ఆకుల రామకృష్ణ, గుమ్మిలేరు సర్పంచులు గుణ్ణం రాం బాబు, దంగేటి చంద్రకళ బాపనయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

చొప్పెల్లలో వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ సుమలత

చీరలు, స్వీట్లు పంచుతున్న సర్పంచ్ అరుణ

మహిళలకు చీరలు, స్వీట్ల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం పేరూరులో సంక్రాతి పండుగ సందర్భంగా గ్రామంలోని పేద, వృద్ధులు, వితంతవులకు గ్రామ సర్పంచ్ దాసరి అరుణ ఆదివారం చీరలు, స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహిళలకు సంక్రాతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెల్లవారు జాము నుంచే 'బార్లు'

మద్యం విక్రయాల్లో నిబంధనలు పాటించని వైనం పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-మండపేట

నిబంధనలు తుంగలోకి తొక్కి తెల్లవారుజాము నుంచి మండపేట పట్టణంలోని బార్లలలో మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న మద్యం దుకాణాలు మండపేటలో ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమై రాత్రి 10 గంటల వరకు జరుగుతున్న నేపథ్యంలో తెల్లవారుజామునే తీరుస్తున్న బార్ల వద్ద మందుబాబులు క్యూ కడుతున్నారు. దీంతో సుమారు ప్రతిరోజు ఉదయం ఆరు గంటల పాటు మద్యం అమ్మకాలు సాగిస్తూ అటు ప్రభుత్వ ఆదాయానికి యెసరు పెడుతూ ఇటు ప్రజల నుంచి అధిక రేట్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటునారు. ప్రభుత్వం మద్యం దుకాణాలకు చెందవలసిన సొమ్ము పక్కదారి పడుతున్నా సంబంధిత అధికారులు చూచి ఉన్నట్లు వ్యవహరిస్తున్నారు. వీటిపై అనేక మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ ఉండడం పలు విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మద్యం విక్రయించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా బార్ నిర్వహకులకు ప్రభుత్వ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా ఇష్టా రాజ్యాంగ మద్యం అమ్మకాలు సాగిస్తూ వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రభుత్వ అనుమతికి అనుగుణంగా వ్యాపారం సాగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఫిర్యాదులు వస్తే చర్యలు

ఈ విషయంపై రాజమహేంద్రవరం డిపో మేనేజర్ నాగమల్లేశ్వరరెడ్డిని వివరణ కోరగానిబంధనల ప్రకారం మద్యం అమ్మకాలు చేపట్టాలని ఫిర్యాదులు వచ్చినట్లయితే చర్యలు చేపడతామన్నారు.

మండపేటలో తెల్లవారుజాము నుంచే మద్యం అమ్మకాలు

ఎడిటర్ చోటా కె.ప్రసాద్‌తో ప్రజాప్రతినిధులు

ప్రశాంతతకు నిలయం గోదావరి జిల్లాలు

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రపంచంలోనే ప్రశాంతమైన నిలయం గోదావరి జిల్లాలని సినీ పరిశ్రమకుచెందిన ఎడిటర్ చోటా కె.ప్రసాద్ అన్నారు. చెముడులంక వచ్చిన సందర్భంగా గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాసును తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆదివారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గోదావరి జిల్లాలో జన్మించడం తన పూర్వజన్మ సుకృతమని అన్నారు. గోదావరి జిల్లాల్లో ఉండే ప్రశాంతమైన వాతావరణం, సౌకర్యాలు మరి ఏ దేశంలోనూ ఉండదన్నారు. సంక్రాంతికి విడుదలై తాను ఎడిటింగ్ చేసిన సినీ నటుడు చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య చిత్రం ఘనవిజయం సాధించడం తనకెంతో మంచి పేరు తెచ్చి పెట్టిందన్నారు. ఈ చిత్రాన్ని ప్రజలు వీక్షించి మరింత ఆదరించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే సినీనటుడు రామ్ చరణ్ నటించబోయే చిత్రానికి కూడా ఎడిటింగ్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు దొండపాటి చంటి, దొండపాటి వెంకటేశ్వరరావు, అడబాల వీర్రాజు, నాగిరెడ్డి సత్యనారాయణ, మోటూరి సురేష్, దొండపాటి శ్రీను, తమ్మన హరి తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అందని పశు నష్టపరిహారం

మూడేళ్లగా రైతుల ఎదురుచూపులు పట్టించుకోని పాలకులు, అధికారులు

ప్రజాశక్తి-మండపేట

వ్యవసాయంతో పాటు ఆర్థిక సాయంగా ఉండేందుకు రైతులు పశువులను పెంచుతుంటారు. అంలుతే ఆ కుటుంబానికి ఆసరగా ఉన్న పశువులు వివిధ కారణాలతో చనిపోతే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. అలా నష్టం వాటిల్లిన రైతులను ఆదుకోనేందుకు ప్రభుత్వం పశువులకు బీమా సౌకర్యం అమలు చేస్తుంది. రైతు రూ.750 ప్రీమియం చెల్లిస్తే ప్రభుత్వం అంతే మొత్తం చెల్లించడం వల్ల పూర్తిగా నష్టపోకుండా రూ.30 వేలు పరిహారం అందించేవారు. గత నుంచి ఈ పథకం అమలు జరుగుతున్న వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత కొన్ని మార్పులను తీసుకువచ్చింది. పశు పోషకులకు ప్రీయం భారం కాకుడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి చనిపోయిన పశువులకు పరిహారం అందిస్తోంది. అయితే ప్రభుత్వం ప్రకటించిన వైఎస్ఆర్ పశు నష్ట పరిహారం పథకం కింద నమోదు చేసుకున్న లబ్ధిదారులకు గత మూడు ఏళ్లగా చెల్లింపులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

పథకం అమలు ఇలా..

కనీసం ఒక ఈత ఈనిన 2 నుంచి 10 సంవత్సరాల ఆవు, 12 సంవత్సరాలలోపు గేదెలకు ఈ పథకం వర్తిస్తుంది. చనిపోయిన మేలుజాతి, గుర్తింపు పొందిన దేశవాళీ ఆవులకు రూ.15 వేలు, సంకరజాతి ఆవులు, గెదెలకు రూ.30వేలు చొప్పున పరిహారం ఇస్తారు. నమోదు కోసం వచ్చిన పశువుల చెవులకు సంబంధిత అధికారులు ట్యాగ్ వివరాలు నమోదు చూసుకుంటారు.

నమోదు ఇలా

పశువులు చనిపోయిన వెంటనే సమీపంలోని పశుసిబ్బందికి సమాచారం అందించాలి. సమాచారంతో వైద్యులు పోస్టుమార్టం చేస్తారు. ఆ నివేదకను అధికారులు ప్రభుత్వానికి అందజేస్తారు.

పశువులను శుభ్రపరుస్తున్న పశుపోషకుడు

ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించాం...

క్లైమ్‌లపై ఉన్నతాధికారులకు నివేదించాము. త్వరలో రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుంది. జిల్లాలో 1644 కేసులు నమోదైతే ఇప్ప టికే 129 క్లైమ్‌లకు చెల్లింపులు జరిగాయి. ఇటీవల జరిగిన ఆడిట్‌లో 46 తిరస్కరించ బడగా మిగిలిన1469కి త్వరలో చెల్లింపులు జరు గుతా యి. మండపేట, రాయవరం మండలాలకు సంబం ధించి 230 పశువుల కునష్ట పరి హారం అందాలి. **-డా.జైపాల్, జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి,అమలాపురం**

నేటికీ పరిహారం అందలేదు

రెండేళ్ల క్రితం మా గేదె మకాంలో మృతి చెందింది. పశువైద్యులు వచ్చి పంచనామ తదితర కార్యక్రమాలు చేశారు. తరువాత కాగితాలను పూర్తి చేసి వైద్యశాలలో అందించాము. గేదేను రూ.70 వేలకు కొన్నాము. అయితే నేటికీ తమకు నష్టపరిహారం అందలేదు. అధికారులు స్పందించి పరిహారం అందించాలి

-ఎ. వెంకట సత్యసాయి, పశుపోషకుడు, పాలతోడు

అధికారులు చర్యలు చేపట్టాలి

మరో రెండు నెలలో ఈనుతుందనుకున్న పశువు చనిపోయింది. దాని ఖరీదు సుమారుగా రూ.60వేలు ఉంటుంది. అయితే ఇంతవరకు ఎటు వంటి నష్ట పరిహారం తమకు అందలేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు త్వరితగతిన స్పందించి నష్ట పరి హారం అందించేందుకు చర్యలు చేపట్టిఆదుకోవాలి.

-బి.వెంకటరాజు, రైతు, వెలగతోడు

కోటలో వందే భారత్ రైలు సందడి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సికింద్రాబాద్ - విశాఖ - సికింద్రాబాద్ ల మధ్య నూతనంగా ప్రవేశపెట్టి ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించిన వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు సామర్లకోటలో సందడి చేసింది. ఆదివారం రాత్రి సామర్లకోట చేరుకున్న రైలుకు మాజీ మంత్రి, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప తదితరులు పాల్గొని స్వాగతం పలికారు. నూతన రైలు ను చూడడానికి జనం అధిక సంఖ్యలో రావడం తో స్టేషన్ కిక్కిరిసి పోయింది. ఎమ్మెల్యే రాజప్ప, టీడీపీనాయకులు రైలు ఎక్కి కొంతప సేటికి దిగారు .ఈ సందర్భంగా నాయకులను స్టేషన్ మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే బాబు, కాకినాడ ఐఆర్‌టీఎస్ ఏరియా ఆఫీసర్ డీ.వినయ్‌కాంత్, అసిస్టెంట్ డివి జనల్ ఇంజనీర్ బి.శివ ప్రసాద్, స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్లు సత్యనారాయణ రాజు, లోవరాజు, రామ సుబ్బారావు, డీ సాయి శంకర్, చీఫ్ టికెట్ ఇన్స్పెక్టర్ రామకష్ణ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వి.గిరి, ఆయా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

రైలు లో ఎంఎల్ఎ రాజప్పకు స్వాగతం పలికిన రైల్వే అధికారి

మిస్టర్ ఇండియాగా విజయం సాధించిన రాజేష్

మిస్టర్ ఇండియాగా పెద్దాపురం యువకుడు రాజేష్

ప్రజాశక్తి - పెద్దాపురం

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో వెస్ట్ బెంగాల్ బాడీ బిల్డింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 57 వ జాతీయస్థాయి బాడీ బిల్డింగ్- 2023 పోటీల్లో పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామానికి చెందిన దేపాటి రాజేష్ 65 కేజీల విభాగంలో మిస్టర్ ఇండియా గా బంగారు పతకం సాధించాడు. అలాగే ఓవరాల్ ఛాంపియన్షిప్ పోటీలో రన్నరప్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా పెద్దాపురం ఫేస్‌బుక్ బృంద సభ్యులు పెదిరెడ్డి నరేష్, వంగలపూడి శివకృష్ణ, నవీన్ నాని, సత్య ప్రశాంత్, లక్ష్మణ్ దివాకర్, నెల్లూరి హర్ష రాజేష్ ను అభినందించారు.

కోటనందూరు మండలం ములగపూడి జడ్‌పి స్కూలక్ష కలిసిన పూర్వ విద్యార్థులు

ఉత్సాహంగా ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - కోటనందూరు

రౌతులపూడి మండలం ములగపూడి జడ్‌పి హై స్కూల్లో1991 పదవ తరగతి విద్యార్థులు సోమవారం నాడు నాడు పూర్వ విద్యార్థుల అపు రూప ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలనాటి బాల్య స్నేహితులను కలుసుకోవడం మధురానుభూతినిచ్చిందని ఎల్ఐసి ఉద్యోగ సంఘాల యూనియన్ నాయకులు కెఎన్‌వి సత్యనారాయణ అన్నారు. కాలంతో పాటు పరుగులెడుతున్న తరుణంలో ఉద్యోగం వ్యాపారం వ్యవసాయము మరియు ఇతర రంగాలలో జీవనం సాగిస్తున్నాము. చిన్ననాటి స్నేహితులు అందరమూ కలుసుకోవడం ఆనందం ఇచ్చిందని అన్నారు. చదివిన పాఠశాలను చూసి ఆ యొక్క జ్ఞాపకాలను స్మరించుకుంటూ సంతోషాల్లో మునిగి తేలారు. కార్యక్రమంలో అయితా నాగేశ్వరరావు, పంపనా శ్రీనివాసరావు, ఆర్. వీర వెంకట సత్యనారాయణ, ఎరకయ్య కాపు, ఈగల రమేష్, పాలమూరు నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దర్శనానికి వచ్చిన ఎమ్ఎల్‌సి తోట త్రిమూర్తులు తదితరులు

గనిపోతురాజుకు ఎంఎల్‌సి తోట పూజలు

ప్రజాశక్తి -కాట్రేనికోన

మండలంలోని కేశవరం గ్రామంలో గని పోతురాజు స్వామిని ఎమ్ఎల్‌సి తోట త్రిమూర్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మంగళవారం జరగనున్న తీర్థ మహోత్సవానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం దేవస్థానం, వైసిపి కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్మించిన షెడ్లను ఎమ్ఎల్‌సి తోట ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వుండమట్ల శ్రీనివాసు, మండల ఆర్‌బికె ఛైర్మన్ అన్నందేవుల చంద్రరావు, తుపాకుల ప్రసన్నకుమార్, ఆలయ ఇఒ అన్నందేవుల శ్రీనివాస్ ఏర్పాట్లు పర్యవేక్షించగా రూరల్ ఎస్ఐ బళ్ల శివ కష్ణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ముగిసిన కోడి పందేలు

ప్రజాశక్తి -కాట్రేనికోన

కాట్రేనికోన మండలంలో చెయ్యేరు, గెద్దనపల్లి, మొక్కల తిప్ప, వేట్లపాలెం, లైట్ హౌస్ ప్రాంతాల్లో సంక్రాంతి పండుగ మూడు రోజుల పాటు సాంప్రదాయ కోడి పందేలు జరిగాయి. ముమ్మిడివరం సిఐ జానకిరామ్ ఆదేశాల మేరకు కాట్రేనికోన ఎస్ఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిశాయి. చివరి వరకూ గుండాట, పేకాటలకు అవకాశం కల్పించకుండా పోలీసులు ఉక్కుపాదం మోపారు. దీంతో నిర్వాహకుల ఆశలు అడి ఆశలయ్యాయి. కోడి పందేల కంటే వాటి అనుసరించి నిర్వహించే గుండాటలకే అధిక ఆదాయం వస్తుందని భావించిన నిర్వాహకుల నిరాశమిగిలింది. ఈ సంక్రాంతికి నిర్వహించిన కోడిపందేలు ప్రశాంతంగా ముగియటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఫోటో ఉంది వాడగలరు.

జూదాలు నిర్వహిస్తున్న 16 మంది అరెస్టు

ప్రజాశక్తి - తాళ్లపూడి

సంక్రాంతి పండగని పురస్కరించుకుని మండల పరిధిలో కోడిపందేలు, గుండాట నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి 16 మందిని అరెస్టు చేసినట్లు తాళ్లపూడి ఎస్ఐ కెవి.రమణ తెలిపారు. కోడి పందేలు నిర్వహిస్తున్న బరుల వద్ద కేసులు నమోదు చేసి 13 మందిని, రెండు గుండాట బోర్డులపై కేసును నమోదు చేసి మరో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99189

కొరవడిన నిఘా

పిఠాపురం వద్ద చెక్ పోస్ట్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆదాయం నానాటికీ తగ్గుతూ వస్తుంది. సిబ్బంది కొరత, ఇతర కారణాల వలన చెక్ పోస్టులపై పర్యవేక్షణ కొరవడిం దనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వం గతంలో చెక్ పోస్టులపై నిఘా కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ప్రతిపా దనలు చేసినా సర్కారు పట్టించుకోవడం లేదు. జిల్లాలో కాకినాడ అర్బన్, కరప, కాకినాడ రూరల్, పిఠాపురం, తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట, సామర్లకోట, పెద్దాపురం ప్రాంతాల్లో 9 వ్యవసాయ మార్కెట్ కమిటీలున్నాయి. సామర్లకోట మినహా 16 చోట్ల చెక్ పోస్టులు పని చేస్తున్నాయి.

తనిఖీ కేంద్రాల్లో నిఘా ఏదీ?

వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు వీటి ద్వారా వెళుతుంటే వాటికి సంబంధించిన మార్కెట్ సెస్ చెల్లించారా లేదా అనేది ఇక్కడ ఉండే సిబ్బంది తనిఖీ చేయాల్సి ఉంది.ఒక వేళ సెస్ తక్కువగా చెల్లించి ఉంటే ఆ వాహనా లను నిలిపి, మిగిలిన మొత్తాన్ని వసూలు చేయాలి. వ్యవసాయ మార్కెట్ కమిటీలకు తనిఖీల ద్వారా వచ్చే ఆదాయమే చాలా కీలక మైనది. అయితే పలు చోట్ల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కొన్ని చోట్ల పలు వాహనాలను చూసీ చూడనట్లు వదిలేస్తున్నట్లు, మరి కొన్నిచోట్ల వాహనాలను తనిఖీలు చేసినా సొమ్ములకు అలవాటుపడి వదిలేస్తున్నారనే విమర్శలు, మరోవైపు పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు మార్కెట్ కమిటీల అధికారులపై వినిపిస్తున్నాయి.

కార్యరూపం దాల్చని ప్రతిపాదన

వ్యవసాయ మార్కెట్ యార్డులతో పాటు చెక్ పోస్టుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానిక జిల్లా అధికారులు గతంలోనే ప్రభుత్వానికి ప్రతిపాదన పంపారు. ప్రభుత్వం కూడా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని భావించింది. అయితే ప్రతిపాదన చేసి రెండేళ్లు కావస్తున్నా నేటికీ ఆచరణ సాధ్యం కాలేదు. కాగా చెక్ పోస్టుల వద్ద చెప్పిందే లెక్క అన్నట్లుగా వ్యవహారం సాగుతోంది. నిఘా కెమెరాలు ఏర్పాటు చేస్తే ఏయే వాహనాలు వెళుతున్నాయో, సిబ్బం దిపై పర్యవేక్షణ కూడా చేయొచ్చు. వారు పారదర్శకంగా పని చేసే వీలు ఏర్పడుతుంది.

ఏఎంసీలకు ఆదాయాన్ని సమకూర్చే చెక్‌పోస్ట్‌ల నుంచి గతం కంటే ఆదాయం క్రమంగా తగ్గుతోంది. ఈ ఏడాది ఇప్పటి వరకు సుమారు రూ.22 కోట్లు వచ్చింది. వార్షిక లక్ష్యం రూ.30.11 కోట్లు కాగా ఇప్పటి వరకు 9 నెలల కాలంలో కేవలం 58 శాతం మాత్రమే లక్ష్యాన్ని చేరుకోగ లిగారు. ఈ నేపథ్యంలో కెమెరాలను ఏర్పాటు చేస్తే అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంటుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

సుంకటరేవు డే అండ్ నైట్ కబడ్డీ పోటీల జట్లతో రైజింగ్ స్టార్స్ స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు

కబడ్డీ పోటీల విజేత రామన్నపాలెం

ప్రజాశక్తి - తాళ్లరేవు

పోలేకుర్రు పంచాయతీ సుంకటరేవు గ్రామంలో రైజింగ్ స్టార్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలో రామన్నపాలెం జట్టు విజేతగా నిలి చింది. ద్వితీయ స్థానాన్ని శ్రీ మహాలక్ష్మి టీం కైవసం చేసుకుంది. మూడో స్థానంలో సుంకట రేవు, నాలుగో స్థానంలో పెదవలసల నిలిచింది. జిల్లా స్థాయి పోటీల్లో భాగంగా ఉత్కంఠగా జరిగిన ఈ పోటీల్లో 18 జట్లు పాల్గొనగా రెండు రోజులు పాటు డే అండ్ నైట్ కబడ్డీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పోలేకురు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, స్థానిక రైజింగ్ స్టార్ స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు, ఫిజికల్ డైరెక్టర్లు పవన్, రాజేశ్వరి, తనూజ్, కాకినాడకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు ఈ పోటీలు నిర్వహించారు.



కురుక్షేత్ర నాటకంలో ఓ సన్నివేశం

కళ్లకు కట్టిన 'కురుక్షేత్రం'

ప్రజాశక్తి -ఏలేశ్వరం

ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో 86వ గౌరీ శంకర వార్షికోత్సవ మహోత్సవంలో భాగంగా ఆదివారం రాత్రి ప్రదర్శించిన కురుక్షేత్రం పౌరాణిక నాటకం పలువురిని అలరించింది. తొలుత ధర్మవరం చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి, జానపద నత్యాలు ప్రేక్షకులను ఉర్రూతలూ గించాయి. కురుక్షేత్రం నాటకంలో ఒకటో కృష్ణునిగా కిలారి లక్ష్మి, రెండో కృష్ణునిగా ఎ.కోటేశ్వరరావు, దుర్యోధ నునిగా ఆసంట బాలాజీ నాయుడు, కర్ణునిగా డి.ఎస్.పి.రావు, ధర్మరాజుగా బలిజేపల్లి అంజిరెడ్డి, భీమునిగా ఆచారి, దృతరాష్ట్రునిగా జీవి రామరాజు, సహదేవునిగా మార్కండేయులు నటించి ప్రేక్షకుల మన్ననలను పొందారు. ఎవరికీ అసౌకర్యం కలుగకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకున్నారు స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్తులు నాటకాన్ని ఆద్యంతం వీక్షించారు.

తాళ్లరేవులో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న కుడిపూడి శివన్నారాయణ

కాజులూరు మండలం అయితపూడిలో చీరలు పంచి పెడుతున్న కొల్లు వెంకటేశ్వరరావు

ప్రతి ఇంటా పండుగే..

1000 మందికి కుడుపూడి చీరలు పంపిణీ

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలోని వెయ్యి మంది నిరుపేదలకు, వృద్ధులకు ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ స్వగృహంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందరికీ భోజనాలు ఏర్పాటు చేసి అనంతరం చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, పి.మల్లవరం ఉపసర్పంచ్ పంపన రామకృష్ణ, ఎంపిటిసి దున్న రాంబాబు, మందపల్లి నాగమ్మ, దడాల సువర్ణలత, ఆనాల భాస్కర్, బల్ల బేబీ, మట్టపర్తి తులసి, కావూరి బుజ్జి,బల్ల ప్రసాద్, గుత్తుల రాము, శీలం శ్రీనివాస్, కుడుపూడి శ్రీనివాస్, శివన్నారా యణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

600 మందికి దుస్తులు పంపిణీ

కాజులూరు ప్రతి పేద ప్రజల గహంలో సంక్రాంతి పండగ జరుపుకోవాలని కొల్లు వెంకన్న ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ అధ్యక్షులు కొల్లు వెంక టేశ్వరరావు అన్నారు. సంక్రాంతి పండగ ప్రతి పేద ప్రజల గహంలో జరుపుకోవాలని గ్రామంలో 600 మంది వద్ధులకు దుప్పట్లు చీరలు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సంద ర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ప్రజలు కూడా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని లక్ష్యంతో గ్రామంలో ఉన్న పేద ప్రజలందరికీ చీరలు దుప్పట్లు పంచిపెడు తున్నామ న్నారు. కార్యక్రమంలో కొల్లు వరలక్ష్మి, రవితేజ, వెంకట చైతన్య కష్ణ, శృతి, వేద, పంపన వెంకటేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

సామర్లకోట రూరల్ సంక్రాంతి సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతీ ఏటా మాదిరిగా స్థానిక ఉప్పు సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది పేదలకు నిర్వాహకులు

సామర్లకోటలో ఉప్పు వారి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రదానం

వస్త్ర దానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది పేదలకు వస్త దానం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ నీటి సంఘం అధ్యక్షుడు ఉప్పు కోదండ రామయ్య, ట్రస్ట్ కుటుంబ సభ్యులు, లబ్ధి దారులు పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం : యువకుడు పరార్

ప్రజాశక్తి - కాజులూరు

యానం నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న వాహనాన్ని మధ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తాళ్లరేవు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్రాంచ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె. వెంకట భవాని తెలిపారు. సోమవారం కాజులూరు మండలం గొల్లపేరేవు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా యానం నుండి 70 బాటిల్లను స్ప్లెండర్ మోటార్ సైకిల్‌పై తీసుకొస్తూ తనిఖీలు నిర్వహిస్తున్నామని గ్రహించి మోటార్‌బైక్‌ను, బాటిళ్లను వదిలి యువకుడు పరారైనట్లు ఆమె తెలిపారు. వాహన నెంబరు ఆధారంగా యువకుడిని పట్టుకుంటామని ఆమె తెలియ జేశారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

రూ. 5 లక్షలు అందజేస్తున్న కొత్తపేట ఎమ్ఎల్ఎ చిర్ల

తెప్ప ఉత్సవానికి విరాళం

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి తెప్పోత్సవం శని, ఆదివారాల్లో ప్రధాన అర్చకులు ముకుందేశ్వర స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తపేట ఎమ్ఎల్ఎ, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గి రెడ్డి ప్రతి ఏటా జరిగే అయ్యప్ప స్వామి మకర జ్యోతి దర్శనం, తెప్పోత్సవం వేడుకలు శాశ్వతంగా జరిపించాలని రూ.5 లక్షలు విరాళంగా అందజేశారు. మండపేట ఎమ్ఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావులు స్వామివారిని దర్శించుకున్నారు.

ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని కరిచర్లగూడెం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మతి చెందినట్లు గోపాలపురం ఎస్ఐ కె.రామకష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామానికి చెందిన జి.శ్రీనివాస్(42) ఆటో నడుపుతూ ఉంటాడు. అయితే ఆదివారం సాయంత్రం ఆటో మీద జగన్నాధపురం గ్రామానికి శవపేటిక తీసుకువెళ్లాడు. అక్కడి నుంచి తిరిగి వస్తున్న సమయంలో ముందు వెళ్తున్న వాహనాన్ని తప్పించే సమయంలో ఆటో బోల్తా పడింది. ఆ ప్రమాదంలో శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని స్థానికులు గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 అత్యవసర వాహనంలో రాజమహేంద్రవరం తరలిస్తుండగా మార్గమధ్యలో బహిర్భూమికి అని వాహనం దిగి ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే మతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుని హత్య

ప్రజాశక్తి - ధవళేశ్వరం

అండబోయినరాజేష్(ఫైల్)

ధవళేశ్వరం గ్రామం లోని మురళీకృష్ణ థియేటర సమీపంలో కంచర లైన్‌కు చెందిన అండబోయిన రాజేష్(28)ను సోమవారం హత్యకు గురయ్యాడు. సిఐ కె.మంగాదేవి తెలిపిన వివరాల మేరకు అండబోయిన రాజేష్‌ను ఓ మైనర్ పదునైన చాకుతో రెండు సార్లు బలంగా పొడిచి పారిపోయాడని తెలపారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంటనే అంబులెన్స్‌కు సమచారం ఇచ్చారు. అంబులెన్స్ వచ్చేసరికే పరిస్థితి విషమించడంతో రాజేష్ మృతి చెందాడు. మైనర్ వివరాలు సేకరించామని, అతని కోసం గాలిస్తున్నామని సిఐ తెలిపారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

శిథిలావస్థకు ఆలమూరు సబ్‌జైల్

శిథిలావస్థకు చేరిన సబ్ జైలు ప్రధాన గేటు

ప్రజాశక్తి - ఆలమూరు

ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటైన ఈ ఆలమూరు సబ్ జైలు దాని ప్రహరి, ప్రధాన గేట్లు ఆలనా పాలనా లేక నాటి వైభవాన్ని కోల్పోయి శిథిలావస్థకు చేరుకుంది. దీనికి తోడు జైలు ప్రాంగణంలో తుప్పలు పెరిగి పాములకు, వివిధ రకాల కీటకాదులకు నిలయంగా మారి దరి చేరాలంటే భయపడి పోతున్నారు. ఈ సబ్ జైల్ ప్రాంతంలో సాయంత్రం అయితే చుట్టుపక్కల విధులు నిర్వహించే ఉద్యోగులు సైతం రహదారి వెంట వెళ్లేందుకు బెంబేలెత్తిపోతున్నారు.

కొంతమంది న్యాయవాదులు ముందుకు వచ్చి గత టిడిపి ప్రభుత్వ హయాంలో నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన అప్పటి హోమ్ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప దష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పునరుద్ధరణకు వినతి కూడా అందజేశారు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వాలు మారాయి గాని ఎటు వంటి చర్యలు చేపట్టలేదని న్యాయవాదులు అంటున్నారు. స్థానికంగా కోర్టులు అందుబాటులో ఉన్న నేపథ్యంలో సబ్ జైలు ఉండటం వలన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అంతేకాకుండా నిందితులకు సమయానికి కస్టడీకి తీసుకోవడంలోనూ, బెయిల్ మంజూరు చేసిన తర్వాత సమయానికి రిలీజ్ చేయడానికి ఎంతో అనుకూలమం. ఆలమూరు న్యాయవాదుల అభిప్రాయ వెల్లడిలో మాత్రం స్థానికంగా జైలు అందుబాటులో ఉంటే కోర్టు సమయానికి నిందితులను వేగంగా ప్రొడ్యూస్ చేయడానికి ఎంతో అనువుగా ఉంటుందని న్యాయవాదుల అభిప్రాయం. ఆలమూరు ఎక్సైజ్ పోలీసులు సబ్ జైల్ తమకు గతంలో ఎంతగానో విశిష్ట సేవలను అందించిందన్నారు. ఇప్పటికయినా సబ్ జైల్ మీద సంబంధిత అధికారులు దష్టి సారించి, జైలు పూర్వ వైభవాన్ని సంతరించుకునేలా చొరవ తీసుకోవాలని ఆలమూరు వాసులు కోరుతున్నారు.

భారీ వృక్షాలతో సబ్ జైలు

Before The Deputy Registrar of Chits /Arbitrator :: Kakinada (Application for reference of a Dispute to Arbitration)

A.A.C.F.No. 302 of 2021

Between:

Peddapuram Syndicate Chits Private Limited, Peddapuram (Regd No. U65992 AP 2019 PTC 065377) rep by its Managing Director /Foreman Sri Chavali Sri Rama Krishna of Peddapuram

...Petitioner /Disputant

AND

Kallakuri Satyananda Murthy and three others ***...Opponents***

1) Kallakuri Satyananda Murthy, S/o. Bhogaraju, aged 40 Years, Business, D.No. 2-8-12/5, Ramaraopeta, Peddapuram.

2) Kallakuri Lakshmi Santhoshi, W/o. Satyananda Murthy, aged 35Years, Housewife, D.No. 2-8-12/5, Ramaraopeta, Peddapuram.

పై నెంబరు దావాలో డిస్పూటంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ రూ.38,763/-లు కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో అప్పొనెంట్స్ నెం. 1 మరియు 2 అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది.24-01-2023వ తేదీన వాయిదా అయియున్నది. పై నెంబరు దావాలో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల సదరు తేదీ అనగా **ది.24-01-2023వ తేదీన ఉదయం గం|| 11:00 ని||లకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరు అయ్యి తెలియపరుచుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించెదరు.

(By Order of Deputy Registrar of Chits)

Kakinada, **Dy.REGISTARR OF CHITS**
16-1-23. Kakinada

Before The Deputy Registrar of Chits /Arbitrator :: Kakinada (Application for reference of a Dispute to Arbitration)

A.A.C.F.No. 300 of 2021

Between:

Peddapuram Syndicate Chits Private Limited, Peddapuram (Regd No. U65992 AP 2019 PTC 065377) rep by its Managing Director /Foreman Sri Chavali Sri Rama Krishna of Peddapuram

...Petitioner /Disputant

AND

Kallakuri Satyananda Murthy and three others ***...Opponents***

1) Kallakuri Satyananda Murthy, S/o. Bhogaraju, aged 40 Years, Business, D.No. 2-8-12/5, Ramaraopeta, Peddapuram.

2) Kallakuri Lakshmi Santhoshi, W/o. Satyananda Murthy, aged 35Years, Housewife, D.No. 2-8-12/5, Ramaraopeta, Peddapuram.

పై నెంబరు దావాలో డిస్పూటంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ రూ.33,902/-లు కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో అప్పొనెంట్స్ నెం. 1 మరియు 2 అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది.24-01-2023వ తేదీన వాయిదా అయియున్నది. పై నెంబరు దావాలో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల సదరు తేదీ అనగా **ది.24-01-2023వ తేదీన ఉదయం గం|| 11:00 ని||లకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరు అయ్యి తెలియపరుచుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించెదరు.

(By Order of Deputy Registrar of Chits)

Kakinada, **Dy.REGISTARR OF CHITS**
16-1-23. Kakinada

Before The Deputy Registrar of Chits /Arbitrator :: Kakinada (Application for reference of a Dispute to Arbitration)

A.A.C.F.No. 299 of 2021

Between:

Peddapuram Syndicate Chits Private Limited, Peddapuram (Regd No. U65992 AP 2019 PTC 065377) rep by its Managing Director /Foreman Sri Chavali Sri Rama Krishna of Peddapuram

...Petitioner /Disputant

AND

Kallakuri Satyananda Murthy and three others

...Opponents

1) Kallakuri Satyananda Murthy, S/o. Bhogaraju, aged 40 Years, Business, D.No. 2-8-12/5, Ramaraopeta, Peddapuram.

పై నెంబరు దావాలో డిస్పూటంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ రూ.2,98,309/-లు కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో అప్పొనెంట్స్ నెం. 1 అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది.24-01-2023వ తేదీన వాయిదా అయియున్నది. పై నెంబరు దావాలో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల సదరు తేదీ అనగా **ది.24-01-2023వ తేదీన ఉదయం గం|| 11:00 ని||లకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరు అయ్యి తెలియపరుచుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించెదరు.

(By Order of Deputy Registrar of Chits)

Kakinada, **Dy.REGISTARR OF CHITS**
16-1-23. Kakinada